# 28న జేఎన్‌టీయూలో స్పాట్ కౌన్సెలింగ్

## బయోటెక్నాలజీ, బీ ఫార్మసీ కోర్సుల్లో మిగిలిన సీట్ల భర్తీకి చర్యలు

**హైదరాబాద్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి):** జేఎన్‌టీయూ అనుబంధ కాలేజీల్లోని వివిధ విభాగాల్లో మిగిలిపోయిన సీట్లభర్తీకి ఈ నెల 28న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు అడ్మిషన్ల విభాగం డైరెక్టర్ బాలునాయక్ తెలిపారు. టీజీఎప్‌సెట్ (బైపీసీ) కౌన్సెలింగ్ అనంతరం జేఎన్‌టీయూ క్యాంపస్ కళాశాలలోని బీటెక్ బయోటెక్నాలజీ కోర్సులో 4, సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ కాలేజీలోని బీఫార్మసీ కోర్సులో 11సీట్లు మిగిలిపోయినట్లు తెలిపారు. ఆయా సీట్లలో చేరేందుకు అర్హులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఉదయం 10గంటలకు హాజరుకావాలని సూచించారు. ఫీజులు, ఇతర వివరాల కోసం జేఎన్‌టీయూ వెబ్‌సైట్‌లో చూడవచ్చన్నారు.

# బీఫార్మసీ, బీటెక్ స్పాట్ ప్రవేశాలు 28న

**కూకట్‌పల్లి, న్యూస్‌టుడే:** బీఫార్మసీ, బీటెక్(బయోటెక్నాలజీ)లో మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం ఈ నెల 28వ తేదీన స్పాట్ ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు జేఎన్‌టీయూ ప్రవేశాల విభాగం డైరెక్టర్ డాక్టర్ బి.బాలునాయక్ తెలిపారు. జేఎన్‌టీయూహెచ్‌లో బయోటెక్నాలజీ, సుల్తాన్‌పూర్ కళాశాలలో బీఫార్మసీలో మిగిలిపోయిన సీట్లలో భర్తీ ఉంటుందన్నారు. ఉదయం 11గంటల నుంచి వర్సిటీ ప్రవేశాల విభాగంలో ప్రారంభమవుతుందన్నారు. ఆసక్తి కలిగిన బైపీసీ విద్యార్థులు ఈ కోర్సుల్లో ప్రవేశానికి అర్హులన్నారు. టీజీఎప్‌సెట్ అర్హత సాధించినవారు రూ.1,300, అర్హత సాధించనివారు రూ.2,100 ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు.